

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

మంగళవారం 19 ఆగస్టు 2025 8 పేజీలు




# ఎస్సారెస్పి 39 గేట్లు ఎత్తివేత

- ప్రాజెక్టులోకి భారీగా కొనసాగుతున్న 1,86,000 క్యూసెక్కుల వరద నీరు
- దాదాపు రెండు లక్షల క్యూసెక్కుల నీటి విడుదల
- ప్రాజెక్టులోకి మత్స్యకారులకు వెళ్లరాదని సూచన
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి

**సూర్య బాల్కొండ /ముప్కాల్**

ఉత్తర తెలంగాణ కల్పతరువు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ మహారాష్ట్ర నుండి భారీగా వరద నీరు రావడంతో ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చింది. ఎగువ విష్ణుపురి,గైక్వాడ్, మలేగావ్, గడ్డన్న ప్రాజెక్టుల నుండి భారీగా వరద నీరు రిజర్వాయర్లోకి వస్తుండంతో ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. పైన ప్రాజెక్టులకు (మిగతా 2లో)



## యూరియా పక్కదారి పట్టించే వారిపై
# ఉక్కుపాదం మోపాలి

- టాస్క్ ఫోర్స్ బృందాలతో గట్టి నిఘా ఏర్పాటు చేయాలి
- వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు
- కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లతో వీ.సీలో మంత్రి తుమ్మల, సీ.ఎస్ వెల్లడి
- సజావుగా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

వ్యవసాయ అవసరాల కోసం కేటాయిస్తున్న యూరియా ఎరువులను పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు స్పష్టం చేశారు. సోమవారం వారు రాష్ట్ర సచివాలయం నుండి వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్, సంచాలకులు గోపి తదితరులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఆయా జిల్లాలలో అందుబాటులో ఉన్న యూరియా ఎరువుల నిల్వలు, పంపిణీ తీరుతెన్నులను సమీక్షిస్తూ, కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ, ఇతర శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించుకుని, ఎక్కడ కూడా యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని (మిగతా 2లో)






## నిజాంసాగర్ ప్రాజెక్టు
# 15 గేట్లు ఎత్తివేత

- 1,25000 వేల క్యూసెక్కుల నీరు విడుదల
- నీటి విడుదలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**సూర్య నిజాంసాగర్**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరద ప్రయాణి అయిన నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లను సోమవారం అర్ధ రాత్రి 1:30 గంటల సమయంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు చేతుల మీదుగా ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీటి విడుదలను ప్రారంభించారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి (మిగతా 2లో)



## సర్వాయి పాపన్నగౌడ్
# పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- ఘనంగా జయంతి వేడుకలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని వక్తలు పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వినాయకనగర్‌లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి (మిగతా 2లో)



## ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన
# జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సోమవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ కామారెడ్డి పట్టణంలో గల మన గ్రోమోర్ ఫెర్టిలైజర్ షాపును వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాప్‌లో యూరియా పెస్టిసైడ్స్ స్టాక్‌ను పరిశీలించారు. 550 యూరియా బస్తాలు గోడౌన్లో నిల్వ ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ (మిగతా 2లో)



# ఎస్సారెస్పి 39 గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

వాటి ఎగువ నుండి భారీగా వరద వస్తు%శీ%డంతో, వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువ గోదారిలోకి విడుదల చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయంటూ నాందేడ్ కలెక్టర్ గురువారం నిజామాబాద్ కలెక్టర్,నిర్మల్ కలెక్టర్ లను అప్రమత్తం చేశారు. దీంతో ఎస్సారెస్పీకి భారీగా వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉందని ప్రాజెక్ట్ అధికారులు వెల్లడించారు.ఆదివారం 86 వేల క్యూసెక్కుల నీటితో మొదలైన వరద నీటి రాక సోమ వారం లక్ష తో ఊపు అందుకుంది. మంగళ వారం ఉదయం లక్షన్నర పైగా వరద నీరు వస్తుందని,ఇది సాయంత్రం వరకు మరింత పెరిగే అవకాశం ఉందని అదికారులు అంటున్నారు. వర్షాలు ఆగకపోవడం, ప్రాజెక్టుకు లక్ష 86 వేల వరదనీరు భారీగా రావడంతో ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువ గోదావరి కి 1,25,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

**- దిగువ కాలువల ద్వారా నీటి విడుదల**

ప్రాజెక్టులోని రిజర్వాయర్ లోకి వరద నీరు భారీగా వస్తు%శీ%డంతో ప్రాజెక్టు ప్రధాన కాలువైన ఎఫ్ ఎఫ్ సి కాలువ ద్వారా నీటి విడుదల చేయాలని ప్రాజెక్ట్ అధికారులు సూచించారు. ఎఫ్ ఎస్ సి ద్వారా 18000 క్యూసెక్కులు, కాకతీయ కాలవ 4700 క్యూసెక్కుల,ఎస్కేప్ గేట్ల ద్వారా 3350క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని అధికారులకు తెలిపారు. మిషన్ భగీరథకు 275 క్యూసెక్కుల, ఇవికాక లక్ష్మీ, అలీ సాగర్,సరస్వతి, గుత్ప వారం బుదవారం సాయంత్రం వరకు గేట్లు సైతం విడుదల చేయవచ్చు.

**- ఒకే రోజులో నిండుకుండలా రిజర్వాయర్ మారింది**

ప్రతిసారి వర్షాకాలం వర్షాలు బాగా కురవడం ఏగువ నుండి ఏకధాటిగా భారీ వరదనీరు వస్తే తప్ప ప్రాజెక్టు యొక్క రిజర్వాయర్ నిండుకుండలా మారేది కాదు. వారం రోజులు వర్షాలు బాగా పడడంతో ఎగువ నుండి భారీ వరద రావడంతో ప్రాజెక్టు నిండుకుండలా మారింది. గత ఏడాది సెప్టెంబర్ లో నిండిన జలాశయం ఈసారి ముందుగా నిండే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంటున్నారు.

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :**

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు,నాలాలు,నదులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందువలన ఆ ప్రాంతాల వైపు ప్రజలు వెళ్లరాదు ముఖ్యంగా పిల్లలు నాలాలు , వాగులు, నది ప్రవహిస్తున్న , రహదారులను దాటరాదని జిల్లా యంత్రాంగం, మండల తహసీల్దార్ సంతోష్ రెడ్డి, ఆయకట్టు అధికారులు,ఎస్సై సుహాసిని,గ్రామ పెద్దలు, స్థానిక అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రాజెక్టు లోకి మత్యకారులు, గొర్రెల కాపరులు వెళ్ళరాదని చెప్పడం జరిగింది.

**- సంతోషంలో రైతులు,పర్యాటకులు**

వర్షాకాలం ప్రారంభమై గత రెండు నెలలు గడుస్తున్న వర్షాలు పడకపోవడంతో అసలు నా అట్లు వేయరా వద్ద అన్న మీ మాంసలో రైతులు పడిపోయారు. అయితే రైతులను సంబరాలకు గురిచేస్తూ వరధ నీరు వారం రోజుల్లోగా శ్రీరాంసాగర్ ను రిజర్వాయర్ ముద్దాడింది. రైతులకు ఖరీఫ్ సీజన్ గట్టెక్కిందని ,ప్రాజెక్టు జులై మాసంలో నే నిండుకుండలా మారేది ఒక నెల ఆలస్యమైనా ఆగస్టు లో రిజర్వాయర్ నిండుకుండల మారడంతో ప్రాజెక్టు గేట్లు ఏ క్షణమైనా వదిలే అవకాశాలు ఎక్కువగా ఉన్న ందున పర్యాటకులు అధిక సంఖ్యలో ప్రాజెక్టు పైకి వచ్చి చేరారు. ప్రాజెక్టు పై కుటుంబ సభ్యులతో, యువకులు ఫ్రెండ్స్ తో కలిసి సెల్ఫీ లు దిగారు. వచ్చిన వారు వచ్చినట్లే వెను దిరిగి వెళ్లిపోవడం బాధాకరం. ప్రాజెక్టు అధికారులు మాత్రం తమకు పై ఆదికారుల ఆదేశాల మేరకు నడుస్తున్నామని, లోపలికి ఎవరికి అనుమతి ని ఇవ్వడం లేదని తెలిపారు.రైతాంగం మాత్రం వర్షాలు ఎక్కువగా కురవడంతో ఒకింత కొందరు పంటలు నష్టపోయినా, చాలా మంది మాత్రం సంతోషంగా వున్నారు. తాము ముందు వేసుకోబోయే పంటలకు మాత్రం ఎటువంటి నష్టం ఉండదన్నారు.

**- ఆయకట్టు నీటి సామర్థ్యం :**

నిజామాబాద్ జిల్లా మెండోరా మండలంలోని పోచంపాడ్ గ్రామానికి చెందిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు యొక్క ఆయకట్టు పూర్తి సామర్థ్యం 1091అడుగులు 90 టీఎంసిలు కాగా మంగళ వారం సాయంత్రానికి ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 1089.2అడుగులు 74.218 టిఎంసీలు గా వుంది. 48 గంటల్లో దాదాపు 25 టీఎంసీల వరద నీరు వచ్చి చేరిందన్నారు.

**- రెండు టర్బైనతో విద్యుత్ ఉత్పత్తి:**

శ్రీరామ్ సార్ ప్రాజెక్టు ప్రధాన కాలువ అయినటువంటి కాకతీయ ద్వారా ఐదు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ఒక్కో టర్బైన్స్ ద్వారా ఆరు మెగావాట్లు , రెండు టర్బైనల ద్వారా 12 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని జెన్కో ఎండి శ్రీనివాస్ తెలిపారు. ఈ ఏడాది 65 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన పేర్కొన్నారు.

**- ప్రమాదపు అంచుల్లో యువత :**

ప్రాజెక్టు అందాలను వీక్షించడానికి భారీగా తరలివచ్చిన యువకులు నీటితో ఆటలాడుతుండటం ఒకింత ప్రమాదమని స్థానికులు అంటున్నారు. ప్రాజెక్టు లో నీటి అంచు వరకు వెళ్లి సెల్ఫీ లు దిగుతూ ఒకరినొకరు పట్టుకోవడం ప్రమాదమని, పోలీస్ శాఖ ఇలాంటి ఆగడాలని అదుపు చేయాల్సిన బాధ్యత ఉందని వీక్షకులు అంటున్నారు.

# యూరియా పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి తుమ్మల సూచించారు. ముందస్తుగానే రుతుపవనాలు ప్రవేశించి సమృద్ధిగా వర్షాలు కురుస్తుండడం వల్ల పత్తి, వరి, మొక్కజొన్న తదితర అన్ని రకాల పంటలను రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏకకాలంలో సాగు చేస్తున్నారని అన్నారు. దీంతో గత సంవత్సరంతో పోలిస్తే, ఈ సీజన్ లో ఇదే సమయానికి ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలను ఎక్కువ మొత్తంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. అయితే, అనేక కారణాల వల్ల కేంద్రం నుండి రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు రాష్ట్రానికి రావడం లేదని, కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇంకనూ రావాల్సి ఉందని మంత్రి వివరించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అందుబాటులో ఉన్న ఎరువులను, ప్రత్యేకించి యూరియా నిల్వలను సజావుగా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు హితవు పలికారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ప్రతి జిల్లాలోని ఆయా మండలాల వారీగా సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను నిరంతరం పరిశీలన చేస్తూ, అవసరం ఉన్న ప్రాంతాలకు సర్దుబాటు చేయాలని సూచించారు. ఎక్కడ కూడా యూరియా స్టాక్ లేదు అనే అభద్రతా భావం రైతుల్లో నెలకొనకుండా, వారి అవసంాలకు సరిపడా యూరియాను అందించేలా అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. ఎరువుల స్టాక్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ, వారిలో నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు. యూరియా అక్రమ రవాణా జరగకుండా, వ్యవసాయేతర అవసరాలకు వినియోగించకుండా కోళ్ల ఫారాలు, పేపర్ మిల్లులు, ఆయా పరిశ్రమలలో తనిఖీలు జరపాలని ఆదేశించారు. పొరుగు రాష్ట్రాలకు ఆనుకుని ఉన్న సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేకం గా చెక్ పోస్ట్ లను నెలకొల్పి, యూరియా ఎరు వులు దారి మళ్ళకుండా చూడాలన్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసు కోవాలన్నారు. ఈ విషయంలో పోలీసు శాఖ కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. అదే సమయంలో యూరియాను అవసరానికి మించి వినియోగించకుండా, ఒకేసారి ఏకమొత్తంలో యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.

**- యూరియా ఎరువులు జిల్లా సరిహద్దులు దాటకూడదులి : కలెక్టర్**

కాగా, జిల్లాలో ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచడం జరిగిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు లు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యతో కలిసి కలెక్టర్ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని సహకార సంఘాలలో ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఒక్క ఎరువు బస్తా కూడా అక్రమంగా జిల్లా సరిహద్దులు దాటి వెళ్ళకుండా గట్టి నిఘా కొనసాగించాలని అన్నారు. సొసైటీలలో ఎరువుల స్టాక్ ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రైవేట్ విక్రయ కేంద్రాలను కూడా మండల వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేసేలా చూడాలన్నారు. ఎక్కడైనా ఎరువుల విక్రయాల్లో అవకతవకలకు పాల్పడడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, నిర్ణీత ధర కంటే ఎక్కువ ధరకు విక్రయాలు జరపడం, ఎరువులను పక్కదారి పట్టించడం వంటివి గుర్తిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత ఖరీఫ్ తో పాటు వచ్చే రబీ సీజన్ లో కూడా ఎరువుల కొరత నెలకొనకుండా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, జిల్లా వ్యవసాయ అధికారి జె.గోవిందు, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సురేష్ కుమార్, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగుబాయి, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ కనబర్చిన పోరాట తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. దౌర్జన్యాలు, అణిచివేతలకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన ధీశాలి సర్వాయి పాపన్న మహరాజ్ అని గుర్తు చేశారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన వేడుకల్లో వక్తలు మాట్లాడుతూ, రాచరిక వ్యవస్థ కొనసాగుతున్న ఆ రోజుల్లో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఓ సాధారణ వ్యక్తి కుల వృత్తిపై పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ అసామాన ధైర్య సాహసాలతో పోరాటం చేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సర్వాయి పాపన్న తెగువను కొనియాడారు. నాటి మొఘల్ రాజుల దౌర్జన్యాలను ఎండగడుతూ వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకుని పన్నుల వ్యవస్థ లేని గొప్ప పరిపాలనను పాపన్న గౌడ్ అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, బీసీ సంఘాల నాయకులు, గౌడ సంఘాల ప్రతినిధులు, గీత వృత్తిదారులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ యూరియా డిస్ట్రిబ్యూషన్ చిన్న, సన్నకారు రైతులకు యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రైవేటు, ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా యూరియా సరఫరా సక్రమంగా ఇచ్చేటట్టు చూడమన్నారు. యూరియా మన జిల్లా రైతులకు మాత్రమే అందేటట్టు మన జిల్లా చెక్పోస్టులలో గట్టి భద్రత ఏర్పాటు చేయాలని అన్నారు. మన జిల్లా యూరియా పక్క డిస్ట్రిక్ట్ కి వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు.యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, నానో యూరియా రేటు తక్కువ ఉండటంతో పాటు 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుందని నానో యూరియా రవాణాకు అదనంగా రవాణా ఖర్చులు కూడా ఉండవు, డ్రోన్ ద్వారా సులభంగా పిచికారి చేయవచ్చు కాబట్టి యూరియా బస్తాలకు బదులు నానో యూరియా ప్రమోట్ చేయాలని సూచించారు. ఎక్కడా సబ్సిడీ యూరియా పక్కదోవ పట్టకుండా అనగా ఇండస్ట్రీస్కు, గాని ప్లైవుడ్ ఇండస్ట్రీస్ గాని పెయింట్ ఇండస్ట్రీస్ గాని వెళ్లకుండా అధికారులు పరిశ్రమలను సర్ప్రైజ్ విజిట్స్ చేయమని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఏడిఏ, మండల వ్యవసాయ తదితరులు ఉన్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టు 15 గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

ఎగువ ప్రాంతంలో నుండి వరద నీరు ఎక్కువగా రావడంతో నీటి విడుదలను ప్రారంభించినట్లు నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. ప్రాజెక్టులోకి ఎగువ భాగంలో ఉన్న సింగూరు ప్రాజెక్టు గేట్లు ఎత్తడం వల్ల 40,000 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గ వస్తుందని, పోచారం ప్రాజెక్టు నుండి సుమారు పదివేల క్యూసెక్కుల నీరు వస్తుందని,. హల్దీ వాగు నుండి సైతం వరద నీరు వచ్చి ప్రాజెక్టులో చేరడంతో ఇన్ ఫ్లో భారీగా పెరిగిందన్నారు. ప్రాజెక్టులోకి సుమారు 1,20,000 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గా రావడంతో ప్రాజెక్టు 15 ను గేట్లను లక్ష 25 వేల క్యూసెక్కుల నీటిని మంజీరా లోకి విడుదల చేస్తున్నారు ప్రాజెక్టులోకి 40 సంవత్సరాల తర్వాత 1,50,000 క్యూసెక్కుల భారీ ఇన్ ఫ్లో రావడం జరిగిందన్నారు.నిజాంసాగర్ ప్రాజెక్టుకు మొత్తం 48 వరద గేట్ల ఉన్నాయని ఆ గేట్ల ద్వారా ఐదు లక్షల 25 వేల క్యూసెక్కుల నీటిని మంజీరాలోకి విడుదల చేసే సామర్థ్యం ప్రాజెక్టుకు ఉందన్నారు.ప్రాజెక్టు 20 గేట్లను రిపేరు చేయడం జరిగిందన్నారు. అధికారులమంతా అప్రమత్తంగా ఉన్నామని ప్రాజెక్టుకు వస్తున్న వరద నీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నామన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందన్నారు. రెవెన్యూ అధికారులు, ఫ్రెంట్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తూ అలర్టుగా ఉండాలని సూచిస్తున్నామన్నారు. సోమవారం సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్టులోకి 95 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుందన్నారు. ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో పెరిగితే మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు దిగువ పరివాహక ప్రాంత ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పశువుల కాపరులు, గొర్రెలు, మేకల కాపరులు మంజీరా పరివాహక ప్రాంతంలోకి వెళ్ళవద్దని ఆయన సూచించారు. ఆయనతోపాటు నీటిపారుదల శాఖ ఈఈ సోలోమాన్, ఏఈఈ లు సాకేత్, అక్షయ్ కుమార్, శివకుమార్, ఎస్సై శివకుమార్, నీటి పారుదల శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గంగాతరంగాలు సమాజ ప్రతిబింబాలు

సూర్య మెర్పాడ్

గంగా తరంగాలు కవిత సంచిక నేటి సమాజానికి ప్రతిబింబంగా నిలుస్తుందని, ప్రముఖ కవులు, ఇందూర్ బాల సాహిత్య వేదిక అధ్యక్షులు కాసర్ల నరేష్ రావు, తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కార గ్రహీత వి.పి చందన్ రావులు అన్నారు. మెర్పాడ్ లో నిర్వహించిన ప్రముఖ రచయిత్రి దడివె గంగాజమున రచించిన గంగా తరంగాలు కవిత సంచికను అతిథుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, సమాజంలోని అనేక అంశాలను ప్రతిబింబించేలా కవితా సంపుటి వుందని వారు విశ్లేషించారు. ఈ రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దానివల్ల కొత్త కవులు ముందుకు వస్తారని తెలిపారు. మనిషి మనసులో నుంచి పుట్టినటువంటి సంఘర్షణలు నిజమైన కవిత్వానికి పునాదిరాళ్లు వంటివని అన్నారు. కవిత్వం చాలా గొప్పదని, కవిత్వం రాసేవాళ్ళు మానసికంగా బలపడతారన్నారు. మనిషి యొక్క మానసిక క్షోభలో నుంచి పుట్టే ఆలోచనలు నిజమైన కవిత్వానికి ఊపిరి లాంటిదన్నారు. కవితా సంపుటిలను కార్యక్రమం లో పాల్గొన్న వారందరికీ అందజేశారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత దడివే గంగజమున ను వారి గురువులు నంబల గిరి శ్రీదేవి దంపతులతో పాటు పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శతాధిక పుస్తక రచయిత భవాని, సాహిత్య వేదిక కరీంనగర్ అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్, తెలంగాణ రచయితల వేదిక సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్, వివిధ జిల్లాలకు చెందిన కవులు శారద, కృష్ణవేణి గడప, అంగల శ్రీవాణి, ప్రవీణ్ శర్మ, తిరుమల శ్రీనివాస్ ఆర్య, శ్రీనివాస్ మూర్తి లతో పాటు కవులు, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు...పాల్గొన్న జిల్లా కలెక్టర్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న375 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "సర్వాయి పాపన్న 1650లో వరంగల్ జిల్లా రఘునాథపాలెం మండలం, కిలాష్పూర్ గ్రామంలో జన్మించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి 1675లో సర్వాయిపేటలో రాజ్యం స్థాపించారు. గోల్కొండ కోటపై 12,000 మంది గెరిల్లా సైనికులతో దాడి చేసి, వరంగల్-భువనగిరి ప్రాంతాలను జయించారు. భువనగిరిని రాజధానిగా చేసుకొని 30 సంవత్సరాల పాటు పరిపాలించారు" అని వివరించా రు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్ నాయక్, డిబిసిడిఓ సయ్యద్ రఫీక్, అసిస్టెంట్ బిసిడిఓ చక్రధర్, గౌడ సంఘం నాయకులు రాజా గౌడ్, పల్లె రమేశ్ గౌడ్, తిరుమల గౌడ్, బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత మహిళకు, పోలీసులు రక్షణ కల్పించాలి

సూర్య మోపాల్

మోపాల్ మండలంలోని సింగం పల్లి గ్రామంములో ఇటీవల తాడుతో గుంజకు బంధించిన ఘటనలో బాధిత మహిళకు పత్యర్థుల నుంచి పోలీసులు రక్షణ కల్పించాలని పౌరహక్కుల సంఘం, జన విజ్ఞాన వేదిక (జెవీవీ) ప్రతినిధులు డిమాండ్ చేసారు. గ్రామానికి వెళ్లి భాధిత కుటుంబ సభ్యులతో, స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ వైపు ప్రపంచం సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు దూసుకెళ్తుంటే మరోవైపు ఇలాంటి అనాగరిక ఘటనలు చోటుచేసుకోవడం మానవ సమాజానికి సిగ్గు చేటని పేర్కొన్నారు. నేరస్థులకు శిక్ష పడేలా పోలుసులు సాంకేతిక ఆధారాలు సేకరించాలన్నారు. పౌరహక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రవీందర్, (జెవీవీ) రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామారావు. సీపీఎల్ జిల్లా నాయకులు ప్రవీణ్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి సంధ్యారాణి, రైతు కూలీ సంఘం నాయకులు నారాయణ, గంగారాం, అరుణోదయ జిల్లా నాయకుడు గంగారాం తదితరులు ఉన్నారు.

## వరద కాలువ నీటితో చెరువులను నింపుకోవాలి

సూర్య వేల్పూర్

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి ఇందిరమ్మ వరద కాలువ ద్వారా నీటిని విడుదల చేసిన దృష్ట్యా రైతులు తమ తమ గ్రామాలకు వరద కాలువ ద్వారా ఏర్పాటు చేసుకున్న తూముల ను వదిలి చెరువులను వాగులను కుంటలను నింపుకోవాలని టి.శ్రీనివాస్ రావుగుప్తా తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశం మేరకు నీటి విడుదల చేస్తున్న దృష్ట్యా అంక్సాపూర్, పోచంపల్లి, దోనకల్, పాలెం, ఉప్లూర్,నాగపూర్ గ్రామ చెరువులకు సాగు నీటి ని అందించే తూము లను వదిలి చెరువులను నింపుకొన వలసినదిగా విజ్ఞప్తి చేశారు.

## వాలంటరీ సేవలో శ్రీ చైతన్య విద్యార్థిని విద్యార్థులు

సూర్య- బిక్కనూర్



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీ గా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయంలో శ్రావణ మాస చివరి సోమవారం కావడంతో మండలం నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండల కేంద్రం లోని శ్రీ చైతన్య విద్యానికేతన్ విద్యార్థినీ విద్యార్థులు ఆలయంలో వాలంట రీగా పనిచేసి భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బుర్ల రేణు కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సేవా భావం కలిగే విధంగా ప్రతి సంవత్సరం సిద్ది రామేశ్వర ఆలయంలో శివరాత్రి రోజు, శ్రావణ మాస చివరి సోమవారం రోజు విద్యార్థులు వాలంటరీలుగా సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అశోక్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, ఆలయ కమిటీ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

## నట్టల నివారణ మాత్రల పంపిణీ విజయవంతం

సూర్య- బిక్కనూర్



మండలంలో 19 సంవత్సరాల లోపు వారికి నట్టల నివారణ మాత్రల పంపిణీ విజయవంతంగా పూర్తి చేసినట్లు మండల వైద్యాధికారి హేమీమా చెప్పారు. మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో, కళాశాలలో ఈనెల 11వ తేదీన ఆల్బెండైజల్ మాత్రలు వేసుకొని వారిని గుర్తించి సోమవారం మాత్రలను అందజేసినట్లు, రక్తహీనత సమస్య తలెత్తకుండా ప్రతి ఆరు నెలలకు ఒకసారి నట్టల నివారణ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు, 100% మాత్రల పంపిణీకి సహకరించిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు, తోటి వైద్య సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, మండలంలోని అన్ని గ్రామాల ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

## క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

సూర్య వేల్పూర్



వేల్పూర్ మండలంలోని క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులకు న్యూట్రిషన్ కిట్లను కలెక్టర్ గారి ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగిందని వేల్పూర్ మండల వైద్యాధికారిణి డాక్టర్ వీణ తెలిపారు. ఈ కిట్లు లో కాజు, బాదాం, పల్లీలు, నెయ్యి, ఇతర వస్తువులతో కూడిన నాణ్యమైన పోషక పదార్థాలు ఉంటాయని దానిని క్షయ వ్యాధితో బాధపడుతున్న వారు తీసుకున్నట్లయితే మంచి ఫలితాన్ని పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ గౌస్, సిహెచ్ఓ నారాయణ ,సూపర్వైజర్లు ఎస్తేర్, తబిత, వేణు, తదితరులు ఉన్నారు.

## రాజంపేట మండలంలో ప్రజావాణి..

సూర్య రాజంపేట



రాజంపేట మండలంలో ప్రజావాణి కార్యక్రమం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించబడింది. దరఖాస్తులను పరిశీలించి, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కురిసిన తీవ్ర వర్షాల కారణంగా ఏర్పడిన సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, అవసరమైన సహాయక చర్యలు అందించాలంటూ సూచించారు. ప్రజలకు తక్షణ సహాయం అందించే దుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జానకి ఎంపీడీవో బాలకృష్ణ ఎంపీ ఓ రఘురాం ఏవో శృతి పాల్గొన్నారు.

## చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి

సూర్య బాన్సువాడ రూరల్



జాతీయ రహదారి పనుల్లో భాగంగా కల్వర్టు వద్ద నీరు ప్రవహించేలా ఏర్పాటు చేసిన పైపులో ఓ వ్యక్తి ఇరుక్కుపోయి ఊపిరాడక మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, నసురుల్లాబాద్ మండలం దుర్కి శివారులో కల్వర్టు వద్ద చేపలు పట్టడానికి వెళ్లిన దేశాయిపేట్ గ్రామానికి చెందిన రాజు(28) ప్రమాదవశాత్తు నీటి ప్రవాహంలో పడి మృతి చెందాడు. రోడ్డు పనులు జరుగుతుండడంతో అమర్చిన పైపులో ఇరుక్కు పోవడంతో బయ టపడే వీలు లేకుండా పోవడంతో అక్కడికక్కడే మృతి చెంది ఉంటా డని అనుమానిస్తున్నారు. ఈ ఘటంతో స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గుర య్యారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తు న్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నేత్రపర్వంగా కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట

సూర్య- బిక్కనూర్



మండల కేంద్రంలో స్థానిక ఆర్యవైశ్య అన్నదాన సత్ర ఆవర ణలో నూతనంగా నిర్మించిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నేత్రపర్వంగా కొనసాగింది. ఆలయ అర్చకుల మంత్రోచ్చాల మధ్య విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం ఆలయ ఆవర ణలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్ర హ ప్రతిష్టకు సహకరించిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాములు గుప్తా, కోశాధికారి చీకోటి వెంకటేశం, శెనిశెట్టి రాజలింగం, కోడిపాక ఆంజనేయులు భక్తులు పాల్గొన్నారు

## రామన్నపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

సూర్య వేల్పూర్



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను బీసీ సంఘం మరియు గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .బహుజన వీరుడు సూర్యుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయనను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బలహీన వర్గాల పోరాట యోధులు సర్దార్ పాపన్న గౌడ్ అని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ నవీన్ ,అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి జాంబవచమార్ ,మాజీ వార్డ్ మెంబర్ శోభన్ ,దశ గౌడ్, ఎలుక శ్రీనివాస్ గౌడ్, కిషన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ,శోభన్ ,లింబాద్రి, విటల్ గౌడ్, సంతోష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

సూర్య పిట్లం

పిట్లంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు, సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నేడు జాతీయ రక్త వీర అవార్డును ఢిల్లీలో అందుకోబోతున్న ఉపాధ్యాయుడు. పి వెంకట రమణ

**సూర్య ఎల్లారెడ్డి**

కామారెడ్డి జిల్లా రక్తదాతల సమూహం I ఇంట ర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడు తున్న చిన్నారుల కోసం రెండు సంవత్సరాల కాల వ్యవధిలో నాలుగువేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావాల్సిన రక్తాన్ని రాష్ట్రవ్యాప్తంగా అందజేస్తు న్నందుకు జాతీయ స్థాయిలో రక్తవీర్ పురస్కారా ల ఎంపిక చేసిన సందర్భంగా ఎల్లారెడ్డి కి చెందిన వెంకట రమణ ఉపాధ్యయుడు రక్త విర్ అవార్డు కు ఎంపికయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ గడిచిన 18 సంవత్సరాలుగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ ఇప్పటివరకు 25వేల యూనిట్ల రక్తాన్ని సేకరిం చడం జరిగిందని 2023 నుండి నేటి వరకు తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 4 యూనిట్ల రక్తాన్ని సేకరించడం సంవ త్సర కాలంలో 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి భారతదేశంలోనే ఈ ఘనతను సాధిం చిన సంస్థగా కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నిలిచి ప్రతిష్టాత్మకమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డులు చోటు దక్కించుకోవడం జరిగిందని కామారెడ్డి రక్తదాతల సమూహం ఉపాధ్యక్షులు &ఎల్లారెడ్డి పట్టణానికి చెందినజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండిమాసానిపేట్లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పరుష వెంకటరమణ నేడు దేశ రాజధాని న్యూఢిల్లీలోనీ అశోక హోటల్లో లోక్ సభ స్పీకర్ ఓంప్రకాష్ బిర్లా,కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రాం మేఘావాల్ చేతుల మీదుగా జాతీయ రక్త వీర అవార్డును అందుకుంతున్నట్లు తెలియజేశారు. ఈ పురస్కారం అందుకోవడానికి సహకరించిన రక్తదాతలకు, రక్తదాన శిబిరాలను విజయవం తంగా నిర్వహించడంలో సహకరించిన దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు భవిష్యత్తులో తల సేమియా వ్యాధి చిన్నారుల కోసం మరిన్ని మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి వారి ప్రాణాలను కాపాడుతా మన్నారు ఈ అవార్డు ఎంపికకు సహకరించిన జాతీయ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్, ఐ వి ఎఫ్



సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపల శ్రీనివాస్ గుప్తలకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ప్రపంచ వ్యాప్తంగా వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యా మ్నాయ మార్గాలు లేవని మాన వతా దృక్పథంతో ముందుకు వచ్చే రక్త దాతల సహకారంతో మాత్రమే రక్తాన్ని అందజేయగలమని అన్నారు అలాంటి రక్తదాతలు కామారెడ్డి జిల్లాలో ఎక్కువ సంఖ్యలో ఉండడం దేశానికి గర్వకారణం అని అన్నారు కామారెడ్డి స్ఫూర్తిని దేశవ్యాప్తంగా తీసుకొని యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించు కుని ప్రాణ దాతలుగా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్త దాతల సమూహ వ్యవస్థాపకులు డాక్టర్ బాలు, ఉపాధ్యక్షులు గంప ప్రసాద్,డాక్టర్ వేదప్రకాష్, జమీల్ హైమద్, డాక్టర్ పుట్లఅనిల్ కుమార్, ఎర్రం చంద్రశేఖర్ లు పాల్గొని అవార్డ్ గ్రహీతను అభినందించారు.

## ఎస్సై కి ఘనంగా సన్మానం

**సూర్య- నవీపేట్**



నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ తిరుపతి ని మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ. మీ వంతు సహాయ సహకారాలు అందిస్తే, శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మండలంలో గల ప్రధాన సమస్యలపై వారితో చర్చించారు. ప్రధానంగా అక్రమ మొరం, ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనను కలిసిన వారిలో సంజీవ్ రెడ్డి, ఎస్.కె మూస, అవేజ్ ఖాన్, భీమర్తి మోహన్, వసంత్, జబీర్, ఆసిఫ్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## మండప నిర్వకులు పోలీసులకు సహకరించాలి

**- ఆర్మూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కే. శ్రీధర్ రెడ్డి**

**సూర్య బాల్కొండ**



వినాయక చవితి సందర్భ ంగా మండప నిర్వాహకులు పోలీస్ సహకరించి ఉత్స వాలను భక్తి శ్రద్దలతో ఆనందోత్సవాలా మధ్య జరుపుకోవాలని ఆర్మూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే, శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బాల్కొండ పోలీస్ స్టేషన్ లో బాల్కొండ ఎస్సై కే శైలేందర్ శాంతి కమిటి సమావేశాన్ని ఏర్పాటు చేసారు, ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మండపాలు ఏర్పాటు చేసుకునేవారు స్థానిక పోలీస్ స్టేషన్ లో అనుమతి తీసుకోవాలి అని, మండపల వద్ద విగ్రహ ప్రతిష్ట సమయంలో, నిమజ్జనం సమయంలో డీజే లు ఉపయోగించొద్దని,ఉపయోగిస్తె గుండెపోటుతో బాధపడే వారికీ ఇబ్బందులు తలేత్తుతాయాని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ నిబంధన ప్రకారం భక్తి శ్రద్దలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు,ఈ కార్యక్రమం లో ఎస్సై కే శైలేందర్, పోలీస్ సిబ్బంది,నాయకులు, వినాయక మండప నిర్వహకులు పాల్గొన్నారు

## కొట్టుకుపోయిన గోద్మేగాం-ఖంబాపూర్ వంతెన

**సూర్య పిట్లం**



పిట్లం మండలంలోని గోద్మేగాం-ఖంబాపూర్ గ్రామాల మధ్య ఉన్న వంతెన భారీ వర్షాలకు కొట్టుకు పోయింది.దీంతో ఆ రెండు గ్రామా లకు రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. సమాచారం అందు కున్న ఎస్సై వెంకట్రావు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, చెరువులు, కుంటలు, జలాశయాల వద్దకు వెళ్లడం మానుకోవా లని సూచించారు.

## ఘనంగాస్వర్గీయ సర్వాయి పాపన్న 375 వ జయంతి

**- ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం గౌడ సంఘం అధ్యక్షులు రాజా గౌడ్**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా గౌడ సంఘం ఆధ్వ ర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గారి 375 వ జయంతి ఉత్సవాలను కామారెడ్డి T C S NO 1 అధ్యక్షుడు బండారి రాజా గౌడ్ ఆధ్వర్యంలో మన గౌడ కుల బాంధవుడు సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి ఉత్సవా లను సిరిసిల్ల రోడ్ల గల మన పాపన్న విగ్రహనికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న 375వ జయ ంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుపు కున్నారు.ఈ సందర్భంగా సొసై టీ అధ్యక్షులు బండారి రాజా గౌడ్ మాట్లాడుతూ పాపన్న బహుజ ను ల గురించి చేసిన పోరాటా లను కొనియాడారు. గౌడ కులస్తులకు పాపన్న ఆదర్శమని అన్నారు. ఆయ న చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయ ని అంతేకాకుండా గౌడ కులస్తులకు న్యాయం చేసిన విషయం ఎన్నటికీ మర్చిపోలేము అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఆర్ హరి కిషన్ గౌడ్ యు గోపి గౌడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడిపాక బాలరాజు గౌడ్ మరియు సొసైటీ డైరెక్టర్లు రెడ్డి పేట రామచంద్ర గౌడ్ ఎన్ నారాయణ గౌడ్ శివరాం ప్రదీప్ గౌడ్ ఈ అమర్ గౌడ్ మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నేడు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

**సూర్య వేల్పూర్**

రైతులకు పంట పొలాలపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. పాత మామిడి తోటల పునర్జీవనము, వాతావరణ బులెటిన్, డిజిటల్ వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ వినియో గం, తదితర కార్యక్రమాలపై శాస్త్రవేత్తలు మాట్లాడతారని తెలిపారు.డాక్టర్ బి గోపి ఐఏఎస్ వ్యవసాయ సంచాలకులు పరిచయ కార్యక్రమం ఉంటు ందని అన్నారు . మామిడి తోటల పునర్జీవనంపై రష్మీ భాష ఐఏఎస్, ఆర్టి కల్చర్ డైరెక్టర్ రాజు రెడ్డి వైస్ ఛాన్సర్ ఎస్ కే ఎల్ టి హెచ్ యు, డాక్టర్ సుచరిత, ఎఫ్ ఆర్ ఎస్ సంగారెడ్డి మాట్లాడతారని వాతావరణ బులెటిన్ పై డాక్టర్ ధర్మరాజు శాస్త్రవేత్త ఐఎండి, హైదరాబాద్ టెక్నాలజీ, టెక్నాలజీ పై బాలాజీ నాయక్ డైరెక్టర్ సెంటర్ డిజిటల్ మాట్లాడతారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు. సద్వినియోగపర చుకోవాలని వీటి వీడియో కాన్ఫరెన్స్ విసి యూనిట్ ఉన్న రైతు వేదికలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**సూర్య బీబీపేట్**



మండలం మాందాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో తొలి తెలుగు బహుజన చక్రవర్తి శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ గారి 375 వ జయంతి సందర్భంగా గౌడ సంఘం ప్రతిని ధులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళాలు అర్పిం చారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు నారాగౌడ్,కిష్టాగౌడ్, వెంకట్ స్వామి గౌడ్, స్వామిగౌడ్, రామాగౌడ్, నాగరాజ్ గౌడ్, రాజాగౌడ్, గంగాధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బోప్పన్న గౌడ్, శ్రీమాన్ గౌడ్, దయానంద్ గౌడ్,కార్తీక్ గౌడ్ పాల్గొన్నారు.

## పడగల్ ఊర చెరువు పరిశీలన

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలోని ఊర చెరువును ఎంపీ ఓ సాయిలు పరిశీలించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో నిండుకుండగా మారిన చెరువు వల్ల ఏమైనా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందా అనేది పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా ఇబ్బందులు ఉంటే త్వరితగతిన పై అధికారులకు తెలియజేయాలని సూచించారు .గతంలో జరిగిన సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయన వెంట పంచాయతి సెక్రటరీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సంతత దార మహన్యాస పూర్వక రుద్రాభిషేకం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రా మంలోని పాదరసలింగ దేవాలయం లో ప్రతి ఏటా సంతత ద్వారా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏట నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఇట్టి రుద్రాభి షేకం 18న ఉదయం 8 గంటలకు ఏకాదశి రోజున ప్రారంభమై 19వ తేదీన ద్వాదశి రోజున ఉదయం 11 గంటలకు పూర్తవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాదరస లింగానికి జగతి మహారాజ్ రుద్రాభిషేక కార్యక్ర మాన్ని నిర్వహించారు.అనంతరం శ్రీగురుపాదుకపూజోత్సవం, భజన కార్య క్రమం మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. గురు దేవులు విట్టల్ గౌడ్ మాహారాజు గారి ఆశీస్సుల తో కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామన్నారు. లోక కళ్యాణార్థం ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహి స్తున్నట్లు జగతి మహారాజ్ తెలిపారు. ప్రతి ఒక్కరూ రసలింగేశ్వర స్వామి కృపకు దత్త గురు కృపకు పాత్రులు కావాలని అన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

**సూర్య- బిక్కనూర్**

మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షతోపాటు 200 రూపాయల జరిమానా విధిస్తూ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ తీర్పునిచ్చినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన శివకుమార్ ఆదివారం డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడగా, సోమవారం కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. కాగా శివకుమార్ గతంలో నాలుగు సార్లు మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పోలీసులకు పట్టుబడ్డట్టు ఆయన చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షలు తప్పవని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరించారు

## ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయ అభివృద్ధికి హైదరాబాద్ కు చెందిన రమ్య భరత్ కుమార్ రెడ్డి 5 వేల ఒక వంద 16 రూపాయల విరాళాన్ని ఆలయ కార్యనిర్వాహ ణాధికారి పద్మ శ్రీధర్ కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తనవంతుగా ఆర్థిక సహాయం చేసిన భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటు మెమెంటోను బహుకరించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అందే దయాకర్ రెడ్డి, తాటి పాముల లింబాద్రి, జనార్దన్ రెడ్డి, నీల ఆంజనేయులు, ఏఎంసీ డైరెక్టర్ సిద్ధిరాములు తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ గ్రామానికి చెందిన నిషాద్ బేగం కుమారుడు అబూబకర్ 10 సంవత్సరాల గల బాలుడు కిడ్నీ సంబంధిత వ్యాధితో నిమ్స్ హాస్పి టల్ చికిత్స తీసుకుంటు న్నాడు. వైద్యానికి 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని డాక్టర్లు తెలుపగా విష యం తెలుసుకున్న వేల్పూర్ హెల్పింగ్ హ్యాండ్ స్ అసోసియేషన్ తరపున వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు హెల్పింగ్ హ్యాండ్స్ అసోసి యేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# షణ్ముఖ లింగం పై చట్టపరమైన చర్యలు తీసుకొని,తమకు న్యాయం చేయాలి...

**- సిఎంసి హాస్పిటల్,కాలేజ్ డైరెక్టర్ డాక్టర్.అజ్జ.శ్రీనివాస్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండల కేంద్రంలో ఉన్న సిఎంసి హాస్పిటల్,కాలేజ్ లో సిఎంసి డైరెక్టర్ డాక్టర్.అజ్జ.శ్రీనివాస్ మీడియా సమావేశం సోమవారం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ..సీఎం సి హాస్పిటల్, కళాశాల పునః ప్రారంభించడానికి ( సి ఎస్ ఐ టి ఏ )చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ట్రస్ట్ అసోసియేషన్ తో ఐ ఎం ఎస్ ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ చైర్మన్ అయినా షణ్ముఖ మహాలింగం 100 కోట్ల ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్టు నమ్మబలికి నిజామాబాద్ లో ఉన్న ఒక డాక్టర్.అజ్జ శ్రీనివాస్ను అతని సమీప వ్యక్తితో కలిసి సిఎంసి హాస్పిటల్, కాలేజీలో పెట్టుబడి పెడితే 5% షేర్ హోల్డర్ గా ఇచ్చి డైరెక్టర్ ను చేస్తానని నమ్మించి అతని వద్ద నుంచి ఐదు కోట్ల విలువైన చెక్కులను




తీసుకున్నాడు.కాలేజీలో ప్రారంభించడానికి మూతబడిన భవనాలను మరమ్మత్తులు చేయడానికి,హాస్పటల్ సామాగ్రికి డాక్టర్. అజ్జ.శ్రీనివాస్ రెండున్నర కోట్లు ఖర్చు పెట్టాడు.షణ్ముఖ మహాలింగం మూడు నెలలుగా సిబ్బందిని నియమించుకొని డాక్టర్లు, నర్సులు, సానిటైజేషన్,హౌస్ కీపింగ్ సిబ్బంది,సెక్యూరిటీ గార్డ్స్,హాస్పిటల్, కాలేజీకి కావలసిన సిబ్బంది మొత్తాన్ని ఏర్పరచుకొని గత మూడు నెలలుగా పని చేయించుకుని వారికి జీతాలు ఇవ్వకుండా మోసం చేశాడు.గత నెల మెడికల్ కాలేజ్ ఇన్స్పెక్షన్ బృందం సందర్శించింది.ఆ రోజు నుంచి షణ్ముఖ మహాలింగం కనబడకుండా పోయాడు.నెల రోజుల తర్వాత వచ్చిన ఐ ఎం ఎస్ ఆర్ చైర్మన్ షణ్ముఖ మహాలింగంను హాస్పిటల్ సిబ్బంది నిలదీసి పోలీసులకు అప్పగించారు.వారికి మూడు నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.షణ్ముఖ లింగం పై చట్టపరమైన చర్యలు తీసుకొని,తమకు న్యాయం చేయాలని సిబ్బంది కోరారు.సి ఎస్ ఐ



టి ఏ ఒప్పందం చేసుకున్న షణ్ముఖ మహాలింగం సి ఎస్ ఐ యాజమాన్యానికి ఒప్పుకున్న మొత్తాన్ని అందించక, దానితోపాటు సీఎం సి మెడికల్ కళాశాల,హాస్పిటల్లో పనిచేస్తున్న వారికి జీతాలు ఇవ్వక సిఎంసి మెడికల్ కళాశాల ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాడని అతని ఒప్పందాన్ని రద్దు చేస్తూ సి ఎస్ ఐ టి ఏ తమ ఆధీనంలో తీసుకొని సిఎంసి హాస్పిటల్ లో పనిచేస్తున్న వారికి జీతాలు ఇచ్చి, డాక్టర్లను నియామకం చేసుకున్నారు.దానితోపాటు డాక్టర్ అజ్జ శ్రీనివాస్ కు డైరెక్టర్ గా నియామకం చేశారు.షణ్ముఖ మహాలింగం మీడియా సమావేశం పెట్టి డాక్టర్ అజ్జ శ్రీనివాస్ పై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని డాక్టర్.అజ్జ శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న పంచాయతీ కార్యదర్శి కి సన్మానం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల్ ప్రజా పరిషత్ కార్యాలయం నందు రజనీ కాంత్ పంచా యతీ కార్యదర్శి కి ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు కలెక్టర్ చేతుల మీద తీసుకున్న ందుకు ఘనంగా సత్కరించినైనది. ఈ కార్యక్రమంలో గంగా మోహన్ ఎంపీ ఓ, మండల సిబ్బంది సుమతి సీనియర్ అసిస్టెంట్ , హేమలత జూనియర్ అసిస్టెంట్, శ్రావణ్ కుమార్ టైపిస్టు, పంచాయతీ కార్యదర్శులు రేణుక, వనిత, దేవేందర్, రాజ్ కుమార్, రవి, వికాస్ ఈ పంచాయతీ ఆపరేటర్లు అశోక్ స్వామి, పాల్గొన్నారు

## ఘనంగా సర్ధార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలో కేంద్రంలో సర్ధార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి ఉత్సవాలను మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇమ్రాన్ ఖాన్ కిషన్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వివేక్ విక్కీ, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ నాగపూర్ శ్రీనివాస్ యూత్ జనరల్ సెక్రెటరీ తేజ, నాయకులు యూనుస్, కుందారం శ్రీనివాస్, ప్రవీణ్ గౌడ్ , సంతోష్ గౌడ్, ఆరెపల్లి గంగాధర్, నవీన్ కుమార్,షేరు,అన్వర్ ,గోపు ఉషన్న,దొన్ పాల్ సాయన్న,మెట్టు అశోక్, సట్ల గంగా ప్రవీణ్, గంగమల్లు,తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దేవుని చెరువు ఫీడర్ ఛానల్ మరమ్మతులు చేపట్టాలి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని అయ్యపల్లి,శెట్పల్లి శివారులో ఉన్న దేవుని చెరువు ఫీడర్ ఛానల్ ఇటీవల కూర్షిన భారీ వర్షాలకు కొట్టుకుపోయిందని గ్రామస్తులు తెలిపారు. ఇట్టి కాలువ నీళ్లు అయ్యపల్లి,శెట్పల్లి,అయ్యపల్లి తాండ దేవుని చెరువులకు వస్తాయని దీని కింద ఉన్న ఆరు చెరువులు నిండి ఆయకట్ట కింది భూములు పంటలతో సస్యశ్యామలంగా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కాల్వ తెగడంతో యాసంగి పంటలకు నీళ్లు అందక ఇబ్బందికరంగా ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారుల స్పందించి వర్షాలకు దెబ్బతిన ఫిడర్ ఛానల్ ను వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధా న్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్య క్రమం ద్వారా జిల్లాలోని నలు మూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. సోమవారం రోజున ప్రజా వాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కా రానికి 69 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కార మవుతాయని ప్రజలు ఎంతో విశ్వాస ంతో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేస్తారని వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకొని రిపోర్ట్ ను కలెక్టరేట్ లో అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, కలెక్టరేట్ ఏఓ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సిపి సాయి చైతన్య**

**సూర్య రెంజల్**



కురుస్తున్న వర్షాలకు గోదావరి నదిలోకి వస్తున్న వరద ఉధృతికి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామా బాద్ సిపి సాయి చైతన్య సూచించారు. సోమవారం రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది ఉధృతిని సిపి పరిశీలించారు. ఎగువ ప్రాంతాల నుంచి గోదావరి, మంజీరా నదుల నుండి భారీ ఎత్తున వరద నీరు రావడంతో గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తుందని, నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాలర్లు వేటకు వెళ్ళవద్దని, పశువుల కాపరులు నది ప్రాంతం వైపు వెళ్ళవద్దని సూచించారు. నది శివారు ప్రాంతంలో మునిగిన పంటల వివరాలను కూడా తెలుసుకున్నారు. ఆయన వెంట బోధన్ ఏసిపి శ్రీనివాస్, ఎస్సై చంద్రమోహన్, మండల వ్యవసాయ అధికారి సిద్ధి రామేశ్వర్ లు ఉన్నారు.

## సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య బాల్కొండ**



సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏం చిరంజీవి పేర్కొన్నారు. సోమవారం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ సురేందర్ బాబు ఆధ్వర్యంలో బాల్కొండ మండలం బోదేపల్లి గ్రామంలో కళాజాత బృందం వారిచే అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మాయలో పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ మోసగాళ్ల వల్ల ఎవరైనా మోసపోతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి సంప్రదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా సందర్శినా

**-రాష్ట్ర జైన్ డైరెక్టర్ జేడీ దుర్గాప్రసాద్**

**సూర్య బాల్కొండ**




తెలంగాణ మోడల్ స్కూల్ బాల్కొండ ను మోడల్ స్కూల్ రాష్ట్ర జైన్ డైరెక్టర్ జేడీ దుర్గాప్రసాద్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు వారు పాఠశాల మధ్యాహ్న భోజనం, ను సైన్స్ ల్యాబ్ ను, లైబ్రరీ, ఆన్లైన్లో జరుగుతున్న ఖాన్ ఆకాడమీ, ఫిజిక్స్ వాలా క్లాస్సేస్ లను పరిశీలిచి సంతృప్తి వ్యక్తపరిచారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మెలకువలు నేర్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్, టీచర్ల బృందం గణేష్, సుకుమార్, శ్రీనివాస్ రాజ్, దత్తాద్రి, రవి, శ్రావణి, విగ్నేష్, పాల్గొన్నారు.

## ప్రజావాణికి 52 ఫిర్యాదులు

**సూర్య ఇందూర్**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రావు,లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

**- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయకుమార్**

**సూర్య కామారెడ్డి టౌన్**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి , మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో సోమవారం నాడు బ్యూటీషియన్ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. విజయ్ కుమార్ మాట్లాడుతూ బ్యూటీషియన్ కోర్స్ నందు వివిధ రకాల నైపుణ్యాలను నేర్చుకొని విద్యార్థులు ఉపాధి పొందాలని మరియు పది మందికి ఉపాధి కల్పించాలని తెలిపారు.ఈ కోర్సులో సహజంగా లభించే అలోవీరా, పసుపు, తేనె, నిమ్మరసం వంటి పదార్థాలను ఉపయోగిస్తూ సహజంగా అందాన్ని పెంచుకునే విధానాలను కూడా తెలియజేస్తారని మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ శ్రీమతి శ్రీవల్లి తెలిపారు . కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. కిష్టయ్య,అకాడమిక్ కోఆర్డినేటర్ విశ్వప్రసాద్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ జయప్రకాష్ ,వృక్షశాస్త్ర విభాగాధిపతి దినకర్ మరియు రసాయన శాస్త్ర విభాగాధిపతి మానస మహిళా అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## సాంప్రదాయాలకు ప్రతీక తీజ్ వేడుకలు

**- బీసీ వెల్ఫేర్ అధికారిని**

**సూర్య- బిక్కనూర్**



గిరిజనుల సాంప్రదాయాలకు, ఆచారాలకు ప్రతీక తీజ్ వేడుకలని, బిసి వెల్ఫేర్ అధికారిని సునీత చెప్పారు. సోమవారం తీజ్ వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలోని స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఉత్సవాలలో ఆమె కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తీజ్ వేడుకలను శ్రావణ మాసంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో తీజ్ వేడుకలను నిర్వహిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో దూరదర్శన్ ఏ ఈ గోపాల్, హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ సింగ్ గిరిజన సోదరులు పాల్గొన్నారు.

# దొంగ ఎవరో మీరే తేల్చండి.?

**- డైరెక్టర్ గా అజ్జ, మంత్రి ల తొలగింపు... - కొత్త డైరెక్టర్లతో ఆసుపత్రి నిర్వహణ...**

**- లెక్కలు చెపితే ఎంతైనా ఇవ్వడానికి సిద్ధం... - రూ.1.80 కోట్ల సామాగ్రి సీఎంసికి రాలేదు...**

**- వీటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం... - విలేకరుల సమావేశంలో నిజాలు బయట పెట్టిన సీఎంసి ఛైర్మెన్...**

**- సీఎంసి మెడికల్ కాలేజ్ ఛైర్మెన్ షణ్ముఖ లింగం - చావనైనా చేస్తాను కానీ ఇక్కడి నుంచి వెళ్ళాను : షణ్ముఖ**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




గత కొంత కాలంగా వివాదాస్పందంగా కొనసాగుతున్న డిచ్పల్లి సీఎంసి మెడికల్ కాలేజ్ వ్యవహారంలో కాలేజ్ ఛైర్మెన్ షణ్ముఖ మహాలింగం సోమవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంసి మెడికల్ కాలేజ్ లో నాలుగు నెలలుగా జరిగిన అవినీతి, అక్రమాలు, నియామకాలు తదితర వివరాలను మీడియాకు వెల్లడించారు. ఎం/ఎస్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ సైన్సెస్ %డ% రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఎంఎస్ఆర్) అనుబ వజ్ఞులైన నిపుణులు, వైద్య నిపుణుల బృందం స్థాపించింది. అక్టోబర్ 2024లో నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లిలోని సీఎంసి మెడికల్ కాలేజ్ నువివిధ దశల్లో రూ. 200 కోట్లతో మళ్ళీ ప్రారంభించి కొనసాగించేందుకు ఒప్పందం కుదిరింది. ఐఎంఎస్ఆర్ ప్రయత్నాలతో, 500 పడకల సీఎంసి ఆసుపత్రిని మే 25న రాష్ట్ర అధికారుల ఆమోదంతో ప్రజల కోసం తిరిగి ప్రారంభించాం.

### సేవల కోసం వచ్చి...

ఏప్రిల్, 2025లో డాక్టర్ అజ్జా శ్రీనివాస్ అనే వ్యక్తి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ చాప్టర్ అధ్యక్షుడిగా పరిచయం అయ్యారు. 200 మంది వైద్యుల నెట్ వర్క్ ఉందని చెప్పి 30 మందిని నియమించారు. ఎంసిఐ, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు నియమిచాలని సూచించాం. డాక్టర్ అజ్జా శ్రీనివాస్, ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లో పని చేస్తున్న డాక్టర్ మంత్రి సుమంత్ పలువురు వైద్యులు తాత్కాలిక నియామకాలతో పనిలోకి తీసుకున్నాం. వీరు నామమాత్రంగా ఆసుపత్రికి రావడం వెళ్లడం తప్ప పనిలో కనీస బాధ్యతగా వ్యవహరించడం లేదు. విధులకు రాకున్నా అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేస్తున్నారు. దింతో రోజుకు 10 మంది రోగులు ఆసుపత్రికి రావడం లేదు. డాక్టర్ అజ్జ శ్రీనివాస్, డాక్టర్ మంత్రి సుమంత్, డాక్టర్ ఎల్.పాండు, డాక్టర్ సుమన్ కుమార్, డాక్టర్ సుర్దాని లు ఇష్టరాజ్యాంగా వ్యవహరించారు. 30 మంది వైద్యులు, 20 మంది నర్సులు, 15 మంది పారా-మెడికల్ సిబ్బంది, 25 మంది అడ్మిన్ సిబ్బంది మరియు 35 మంది దినసరి వేతన కార్మికులు ఉన్నారు. వీరందరినీ సిఎంసి సంస్థల చైర్మన్ మరియు నిర్వహణ కమిటీ అనుమతి లేకుండా నియమించారు.డాక్టర్ అజ్జ శ్రీనివాస్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, ఫార్మసీ దుకాణాల నిర్వహణ, నిర్మాణ పనులు, వైద్య పరికరాల కొనుగోలు క్యాంపస్ లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కన్నేశారు. మూడు చెక్కులు రూ. 5 కోట్లకు ఇచ్చారు. దీని కోసం డైరెక్టర్ పోస్టు ఇచ్చాము. కానీ చెక్కులు ఇచ్చారు. డ్రా చేయడానికి వెళితే చెక్కుల డ్రా కు అనుమతి ఇవ్వొద్దని లేటర్ ఇచ్చాడు.

### కొనుగోళ్ళ పేరుతో...

గోపతి రవి కుమార్, బానోత్ ప్రీతి యాజమాన్యంలోని ములుగులోని మెస్సర్స్ బాలాజీ మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్ నుంచి ఎ. శంకర చారి మధ్యవర్తిగా రూ.92 లక్షల విలువైన పాత వైద్య పరికరాలను కొనుగోలు చేసారు. ఈ డబ్బు చెక్కుల రూపంలో చెల్లించాం. వీటిలో రూ.72 లక్షల సామాగ్రి ఇంక అందివ్వలేదు. ఏప్రిల్ 8, 2025లో రూ.88,84,790 విలువైన పరికరాలను కొనుగోలు చేశారు. సీఎంసి నుంచి తీసుకున్న వేకెంట్ చెక్కులను ఛైర్మెన్ అనుమతి లేకుండాఅక్కడ అందజేశారు. దీనిపై ఆ కంపెనీ లీగల్ నోటీసులు జారీ చేసింది. ఆ తరువాతనే అజ్జ శ్రీనివాస్ ను జూన్ 10న తొలగించారు. హైపవర్ కమిటీ చివరకు అజ్జ సర్టిఫికెట్లపై కూడా అనుమానాలు వ్యక్తం చేసింది. హెచ్పీఎస్, ఎన్ఎంసీ లు అజ్జ శ్రీనివాస్ దరఖాస్తును తిరస్కరించాయి.

### ప్రభుత్వ ఉద్యోగి మోసం...

ప్రభుత్వ ఉద్యోగి అయిన మంత్రి సుమంత్ నిజామాబాద్ లోని మెడికల్ కాలేజీలో చేరినట్లు ఆయన చెప్పుకున్నారు. అయితే ఆయన వాదనకు ఆధారాలు లేకపోయినా డాక్టర్ అజ్జ శ్రీనివాస్ గట్టిగా సిఫార్సు చేశారు. ఆ విధంగా ఆయనను సిఎంసి సంస్థలలో ఫ్యాకల్టీ సభ్యుడిగా నియమించారు. ప్రభుత్వ సేవ నుండి సరైన రిలీవ్ ఆర్డర్ ను సమర్పించడంలో, అతని అర్హతలు, అనుబవానికి సంబంధించిన అవసరమైన సర్టిఫికెట్లను సమర్పించలేదు. నోటీసులు ఇచ్చిన స్పందించలేదు. ఇలా విఫలమైనందున జూన్ 10న తొలగించాం. వాస్తవానికి ఇతనిపై ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కు, ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తున్నాం. ఇతనికి కూడా సీఎంసి మెడికల్ కాలేజ్ కు ఇక నుంచి ఎలాంటి సంబంధం లేదు. చావనైనా చస్తా గానీ మెడికల్ కాలేజ్ నిర్వహిస్తాం. ఎవరి వద్ద నుంచి కూడా రూపాయి డబ్బులు వసూలు చేయలేదు. అనారోగ్య పరిస్థితుల్లో ఆసుపత్రిలో చేరాను. నేను ఎక్కడికి పారిపోలేదు. చైర్మన్ అప్రూవల్ లేకుండా 120 మంది నియామకం చేసారు. అర్హత లేని వారిని తొలగించాం. పూర్తి వివరాలతో వాస్తవాలను ప్రచురించి నిజామాబాద్ గ్రామీణ ప్రజలకు న్యాయం చేయండి అని సీఎంసి మెడికల్ కాలేజ్ ఛైర్మెన్ షణ్ముఖ మహాలింగం అన్నారు.

## సర్వాయి పాపన్న జయంతి వేడుకలు..

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల రేణుక ఎల్లమ్మ ఆలయంలో సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విసునూరు నుంచి గోల్కొండ కోట పై దాడి చేసి స్వాధీనం చేసుకొని జెండా ఎగరవేసిన బహుజన ముద్దుబిడ్డ అని తెలిపినారు. నాటి నిరంకుశ పాలనపై యుద్ధం చేసిన యోధుడని, రాచరికపు దోపిడీలను వ్యతిరేకించిన దీశాలి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ గౌడ్, జగన్ గౌడ్, శేఖర్ గౌడ్, సంతోష్ గౌడ్, రవిచంద్ర గౌడ్, సాయి కృష్ణ గౌడ్, దేవాగౌడ్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్ చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలి

**సూర్య వేల్పూర్**



ఎవరైనా మహిళలను అలాగే విద్యార్థినిలు ను ఎవరైనాఈవ్ టీజింగ్ చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సంజీవ్ తెలిపారు. సోమవారం పచ్చల నాడు కూడా గ్రామంలోని కస్తూర్బా బాలికల విద్యాలయం నందు విద్యార్థినిలకు నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు ఉద్యోగినిలు మహిళలు ఈవ్ టీజింగ్ వేధింపుల గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలని డివిజన్ షీ టీం కానిస్టేబుల్ విగ్నేష్, సుమతి తెలియజేశారు. సమాచారం ఇచ్చిన మహిళలు విద్యార్థినిల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఈవ్ టీజింగ్ కు గురయ్యే వారు భయపడకుండా రక్షణ కల్పిస్తామన్నారు. షి టీం నెంబర్ 871 26 59795 కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలని అలాగే 100కు సమాచారం అందించాలని సూచించారు. క్యూఆర్ కోడ్ ద్వారా షీ టీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని విద్యార్థినిలకు మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని వినోద ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మంజీరా నీటితో ముంపుకు గురైన వరి పంటలు.

**- ఉప్పొంగి ప్రవహిస్తున్న మంజీరా నది.**

**- 1300 ఎకరాల్లో నీట మునిగిన వరి.**

**- చెరువులను తలపిస్తున్న వరి పొలాలు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



సింగూర్ ప్రాజెక్టు నీటిని నిజాంసాగర్ ప్రాజెక్టు విడుదల చేస్తుండటంతో మంజీరా నది ఉప్పొంగి ప్రవహిస్తుం డటంతో మంజీరా నది పరివాహక ప్రాంతంకు చెందిన నాగిరెడ్డిపేట మండలం లోని పలు గ్రామాల వరి పంటలు ముంపుకు గురైయ్యాయి.గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, సింగూరు ప్రాజెక్టు నీటిని అధికారులు నిజాంసాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తుండడంతో, పోచారం ప్రాజెక్టు పొంగిపొర్లుతుండ డంతో ప్రాజెక్టు వరద నీరు మంజీరా నది ద్వారా నిజాంసాగర్ లోకి వెళుతుండడంతో మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో మండలం లోని మంచిరన్నది పరివాహ ప్రాంతానికి చెందిన గ్రామాల్లోని వరి పంటలు నీట మునిగాయి. దీంతో మంజీరా నది నీటి వల్ల మండలంలోని నాగిరెడ్డి పేట, చీనూర్, వాడి,వెంకంపల్లి, బంజారా, లింగంపల్లి, గోలి లింగాల్, మాటూర్, మాసానిపల్లి,తదితర గ్రామ శివారులోని రైతుల వరి పంట పొలాలు ముంపుకు గురైయ్యయి. దీంతో పంటలు పంపుకు గురైన రైతులు ఆందోళన చెందుతున్నారు. సోమవారం తాసిల్దార్ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, మండలంలో ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు.

### 1300 వందల ఎకరాలు నీట మునిగిన వరి..

మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 1300 ఎకరాల్లో వరి పంట నీట మునిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశామని వ్యవసాయ శాఖ అధికారి సాయికిరణ్ తెలిపారు. సింగూర్ ప్రాజెక్టు నీటిని నిజాంసాగర్ ప్రాజెక్టు విడుదల చేస్తుండటంతో మంజీరా నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో మంజీరా నది పరి వాహక ప్రాంతం కు చెందిన నాగిరెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలలొ 1300 ఎకరాల వరి పంటలు ముంపుకు గురయ్యాయని ఆయన తెలిపారు.



## సదస్సును విజయవంతం చేయండి..

**సూర్య- నవీపేట్**



ఈనెల 23న చలో బోధన్ మహా గర్జన సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి స్వామి అన్నారు. ఈ మహా గర్జన సన్నాహక సదస్సుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. ఆయేషా ఫంక్షన్ హాల్ బోధన్ లో నిర్వహించే కార్యక్రమానికి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుండి వికలాంగులు, వితంతులు, బీడీ కార్మికులు, చేయూత పింఛన్ దారులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరినారు. ఆయన మాట్లాడుతూ. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం చేయూత పింఛన్లను 2 వేల నుంచి 4 వేలు, వికలాంగుల పింఛన్ 4 వేల నుండి 6 వేలు, కండరాలు క్షీణించిన వారికి 6 వేల నుండి 15 వేలకు పెంచాలని కోరినారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న పింఛన్ ను కూడా అందజేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో షేక్ సలీం, ఆకారం రమేష్, బయ్య సతీష్, వెంకట్, సాయమ్మ, లక్ష్మి, గంగామణి, సావిత్రి పాల్గొన్నారు.

## జిల్లా జట్టుకు ఎంపికయినా బ్యాడ్మింటన్ క్రీడాకారులు

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్వర్యం లో ఆదివారం ఫిట్నెస్ క్లబ్బులో నిర్వహించిన జిల్లా సెలెక్షన్ టోర్నమెంట్ వివిధ విభాగాల్లో ఈ క్రింద క్రీడాకారులు విజయం సాధించి త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనూటకు అర్హత సాధించారని అధ్యక్షుడు కర్నాటి వాసు , సెక్రటరీ కే. వి. కిరణ్ కుమార్ తెలియ చేసారు.

## దళితుని ఇల్లు కూల్చిన వారికి ఐదేళ్ల శిక్ష

**.- జరిమానా విధించిన ఎc,ఎt ప్రత్యేక న్యాయమూర్తి టీ శ్రీనివాస్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

దళిత వ్యక్తికి చెందిన ఇల్లు కూల్చిన కేసులో రెండవ అదనపు ఎc ఎt ప్రత్యేక న్యాయమూర్తి టి. శ్రీనివాస్ ఆరుగురికి ఐదేళ్ల జైలు శిక్ష విధించారు. వివరాలు ఇలా ఉన్నాయి మోర్తాడ్ మండల పరిధిలోని రమ్మన్నపేట గ్రామానికి చెందిన పత్రి పోశయ్య కు చెందిన ఇల్లు కూల్చిన కేసులో బాజిరెడ్డి రమాకాంత్ తో పాటు అరిగేల జనార్దన్, కోమనిపల్లి మల్లేష్, పాలెం గంగాధర్, కాకి విజయ, కుంట రాధ ఏఅనురాధ ల పై 2015లో మోర్తాడ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. కేసు విచారణలో పోలీసులు ప్రవేశ పెట్టిన సాక్షాలు బాధితునికి న్యాయం జరిగేవిధంగా ఉండడం తో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వసంత్ పోలీసుల తరపున బలంగ వాడించారు. దీంతో సాక్షులను విచారించిన న్యాయమూర్తి సోమవారం అరుగురికి ఐదేళ్ల జైలు శిక్ష విధించారు. శిక్షతో పాటు జరిమాన కూడ విధించారు. కేసు నమోదు చేసి సాక్షాలు పక్కాగ ప్రవేశ పెట్టిన పోలీసులను నిజామాబాదు సీపీ పోతారాజు సాయి చైతన్య అభినందించారు.

## గొర్రెల కాపరులు క్షేమంగా ఒడ్డుకు చేరిక

**సహాయక సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే**

**సూర్య నిజాంసాగర్**



బిచ్కుంద మండలంలోని షేట్లూర్ గ్రామ శివారులో మంజీరా నదిలో చిక్కుకున్న ముగ్గురు గొర్రెల కాపరులు ఒక రైతులతోపాటు 656 గొర్రెలను సహాయక సిబ్బంది సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. సహాయక చర్యలో పాల్గొన్న సిబ్బందిని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అభినందించారు.గొర్రెల కాపరులకు సహాయక చర్యల్లో పాల్గొన్న వారికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందించారు. ఈ సహాయక కార్యక్రమంలో పోలీస్ రెవెన్యూ,, సిబ్బందితోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత వలన లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నిజాంసాగర్, కౌలాస్ ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయబడటంతో లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరింది. ఈ నేపథ్యంలో బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలోని శెట్లూర్ గ్రామ పరిసరాల్లో గొర్రెలను మేపడానికి వెళ్లిన నలుగురు గొర్రెల కాపరులు మరియు సుమారు 500 గొర్రెలు చుట్టూ వరద నీరు ఉండడంతో ఎటు వెళ్లలేక చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే రెవెన్యూ, పోలీస్ శాఖలు మరియు ఎస్‌డిఆర్‌ఎఫ్



బృందాలు రక్షణ చర్యలు ప్రారంభించాయి. ముందుగా గొర్రెల కాపరులను ఎత్తైన ప్రదేశాలకు పంపించి, అనంతరం బోటు సహాయంతో వారిని సురక్షితంగా రక్షించినారు, అదేవిధంగా 656 గొర్రెలను సురక్షితంగా కాపాడారు. ఈ రక్షణ చర్యలను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ బాన్సువాడ డి.ఎస్.పి. విట్టల్ రెడ్డి కూడా అక్కడే ఉండి రక్షణ చర్యలను పర్యవేక్షించారు. జిల్లాలో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నిజాంసాగర్, కౌలాస్, కళ్యాణి ప్రాజెక్టుల పరిసర ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లరాదని సూచించారు. చేపల వేటకు గానీ, చెరువులు చూడటానికి గానీ, లోతట్టు ప్రాంతాలకు గానీ వెళ్లడం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. రహదారులపై గాని, గ్రామాల్లో గాని ఏ సమస్య తలెత్తినా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, అవసరమైన అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ పోలీసులు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ రెస్కు ఆపరేషన్ లో పాల్గొన్న అందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల ఏ ఆపద వచ్చిన లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్-100 లేదా జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్లు 08468-220069 / 8712686 133కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు.

# నిబంధనలు విరుద్ధంగా డి.జే లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు

- గణేష్ మండపాల వద్ద పోలీస్ శాఖ అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి

### - ఎల్లారెడ్డి ఎస్ ఐ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని డి.జే, సౌండ్ కలిగిన వ్యక్తులతో సమావేశం నిర్వహించి, డి.జే సౌండ్ కలిగిన వ్యక్తులు పోలీస్ ల సూచనలు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహించినట్లు అయితే, భాజా బజంత్రీలు అని ఎస్సై మహేష్ మండి పడ్డారు ఈ సందర్భంగా ఎస్.ఐ మహేష్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించినా, యాంప్లి ఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద గాని, శోభా యాత్రలో గాని డి.జే లను వాడితే నిర్వాహ కులు మరియు డి.జే యజమా నులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని తెలిపారు.మండపాల వద్ద చిన్న స్పీకర్లు మాత్రమే పోలీస్ శాఖ అనుమతితో వాడుకోవాలి. అవి కూడా రాత్రి 10 గంటల లోపు మాత్రమే వాడుకోవాలి.అధిక శబ్దాలు చేసే డి.జే ల వలన విద్యార్థుల చదువుకు, చిన్న పిల్లలు మరియు వృద్ధుల ఆరోగ్యానికి ఇబ్బందులు కలుగుతున్నాయని, అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ డి.జే లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. డీజే లు వాడితే వాహనాలను సీజ్ చేసి, యజమా నులు, నిర్వాహకులపై కేసులు నమోదు చేసి కోర్టుకు పంపిస్తాం. నిబంధ నలు ఉల్లంఘించిన వారిపై పబ్లిక్ న్యూసెన్స్ కేసులు, BNSS ప్రకారం బైండోవర్ చర్యలు కూడా తీసుకుంటాం. డయల్ 100 కాల్స్, సోషల్ మీడియా ఫిర్యాదులు వచ్చిన వెంటనే వెంటనే స్పందించి డి.జే యజమా నులపై చర్యలు తీసుకుంటాం.ప్రజలు కూడా సహకరించి, శాంతి భద్రత లను కాపాడటంలో పోలీసులకు తోడ్పడాలని కోరారు.ఈ సందర్భ ంగా ఈ రోజు డీజే కలిగిన వ్యక్తులను ఎల్లారెడ్డి తహశీల్దార్, కార్యాలయం లో తాసిల్దార్ ముందు బైండోవర్ చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

**సూర్య బోధన్ రూరల్**



సాలురా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు మరియు విధుల కేటాయింపును పరిశీలించారు. రోజువారి వచ్చే రోగుల గురించి మరియు మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నిరంతరం మెరుగైన ఆరోగ్య సేవలను మరియు రోగులకు సకాలంలో చికిత్స అందించాలని డాక్టర్ రాజ్ కుమార్ కు సూచించారు.

# సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు తక్షణమే నివేదికలు సమర్పించాలి

### - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు మంగళవారం సాయంత్రం లోపు ఆయా శాఖల వారీగా నివేదికలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా కలెక్టర్ సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు విషయమై అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, గురుకులాల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు, నీటి పారుదల, మిషన్ భగీరథ శాఖలకు చెందిన ఖాళీ స్థలాలలో వీటి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖల అధికారులు సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు వీలుగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల భవనాల పూర్తి వివరాలను నిర్దేశిత నమూనాలో పొందుపరుస్తూ, మంగళవారం సాయంత్రం లోపు సమర్పించాలని, సౌర ఫలకాల ఏర్పాటుకు కావలసిన వైశాల్యం, విద్యుత్ కనెక్షన్ తదితర వివరాలను అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్ ఏసీపీ వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి టౌన్**



బిజెపి ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ సర్దార్ వై పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్వాయి పాపన్నజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి అతను చేసిన త్యాగాలు ధీరత్వం వీరత్వం శివోరత్వం గురించి బిజెపి కార్యకర్తలకు పూర్వ ప్రముఖులకు అందరికీ తన యొక్క విజయ గాధ తెలంగాణను 30 సంవత్సరాల గుడిసి వారిని తరిమి,తరిమికొట్టినటువంటి చరిత్రను వివరించారు, ఈ కార్యక్రమంలో సబ్బని వేణు శ్రీకాంత్,శ్రీకాంత్ గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య రెంజల్**



బహుజనుల హక్కుల కోసం పోరా టం చేసిన సర్దార్ సర్వాయి పాప న్న జయంతి వేడుకలను నిర్వహిం చినట్లు గౌడ సంఘం మండల అధ్యక్షుడు ఆగంటి సాయిబాబా గౌడ్ తెలిపారు. సోమవారం రెంజల్ మండలంలోని బాగేపల్లి గ్రామంలో సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలను సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బహుజనుల హక్కుల కోసం మొగల్సులతో పోరాటం చేసిన సర్వాయి పాపన్న ఆశయ సాధనలో భాగ్యస్వాములు కావాలన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు పండ్లను పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు సాయ గౌడ్, తదితరులు ఉన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరా నది.....

### - నీట మునిగిన లో లెవెల్ వంతెన

- మంజీరా నదిని పరిశీలించిన తహశీల్దార్ శశిభూషణ్

**సూర్య బోధన్ రూరల్**



బోధన్ నియోజకవర్గ వ్యాప్తంగా గత నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు చెరువులు పొంగిపొర్లుతున్నాయి. వీటికి తోడు ఎగువన ఉన్న నిజాంసాగర్ గేట్లను సోమవారం ఉదయం ఎత్తడంతో సాలూరా వద్ద మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో సాలూర శివారులో గల నిజం కాలం నాటి లో లెవెల్ వంతెన నీట మునిగింది. మంజీరా నదిని సాలూర తహశీల్దార్ వై. శశిభూషణ్, సాలూర రెవెన్యూ ఇన్స్పెక్టర్ మెహర్ ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మంజీరా నది పరివాహక ప్రాంతాలైనటువంటి హున్సా, మందర్నా ఖాజాపూర్, సాలురా, తగ్గేల్లీ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పశువుల కాపరులు నది వైపు వెళ్ళవద్దని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దని, రైతులు నది వైపు వెళ్ళవద్దని ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప బయటకి రాకూడదని ఆయన సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు ఎవరు ఉండ వద్దని ఒకవేళ అలా ఉన్నట్లయితే గ్రామ కార్యదర్శులకు సమాచారం అం దించి పునరావాస కేంద్రాలలో ఉండాలని ఆయన అన్నారు.

# కుంటలో పడి వ్యక్తి మృతి..

**సూర్య- నవీపేట్**

పువ్వుల కోసం వెళ్లి ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సిహెచ్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం ఫకీరాబాద్ (కోస్లి) గ్రామానికి చెందిన బోదాసు ఎల్లయ్య (50) చెరువులో ఉండే తామర పువ్వులను కోసి అమ్ముతూ జీవిస్తుంటాడు. ఈనెల 8న సాయంత్రం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. కొన్ని సందర్భాల్లో 4 నుండి 5 రోజుల వరకు ఇంటికి వచ్చేవాడు కాదని, ఈసారి అలా రాకపోయేసరికి అనుమానం వచ్చి సోమవారం రైలు పట్టాల పక్కన గల కుంట దగ్గరికి వెళ్లి చూడగా అతని బట్టలు కనిపించాయని, కుంటలో గాలింపు చర్యలు చేపట్టగా కుళ్ళిపోయిన మృతదేహం లభించిందని ఎస్సై తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు తెలిపారు.

# ఎల్లారెడ్డిలో 15 సెంటీమీటర్ల భారీ వర్షం

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి లో ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు 15.2 సెంటీమీటర్ల భారీ వర్షం పడినట్లు అధికారులు తెలిపారు. 15 ఏళ్ల క్రితం 16 సెంటీమీటర్లు వర్షం కురైసిందని మల్లి ఇప్పుడు 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవడం గమనార్హం. కాగా వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలతో పాటు రహదారులు జలమయమవ డంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎల్లారెడ్డిలోని బీసీ కాలనీ లోని పలు ఇళ్లలోకి వర్షపు వరద నీరు వచ్చి చేరింది దీంతో ప్రజలు ఇబ్బం దులు పడ్డారు. మండలంలోని పలు గ్రామాల్లో సైతం వర్షం కురుస్తోంది. భారీ వర్షానికి కళ్యాణి వాగు ఉధృతంగా ప్రవహించడంతో తిమ్మారెడ్డి -ఎల్లారెడ్డి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు వరదల్లో చిక్కుకున్న 4గురు వ్యక్తులను,656 గొర్రెలను రక్షించారు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం సేట్లూరు గ్రామంలో భారీ వరద నీటిలో చిక్కుకుపోయిన నలుగురు మనుషులు 656 గొర్రెలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం రక్షించారు.కౌలాస్ నాలా ప్రాజెక్ట్ గేట్లు తెరవడంతో మంజీరానది వాగులో అకస్మాత్తుగా నీరు పెరగడంతో, బిచ్కుంద మండలం చెట్లూరు గ్రామానికి చెందిన ఒక రైతు, గుండెకల్లూరు గ్రామానికి చెందిన ఇద్దరు గొర్రెల కాపర్లు జుక్కల్ మండలం బస్వాపూర్ కు చెందిన ఒక గొర్రెల కాపరి 656 కి పైగా గొర్రెలు వాగులోని చిన్నదీవిలో చిక్కుకుపోయారని సమాచారం అందడంతో జిల్లా కలెక్టర్ కామారెడ్డి తక్షణమే స్పందించి సంబంధిత శాఖలకు అత్యవసరంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మొదటగా మద్నూర్ ఫైర్‌స్టేషన్ 7మంది సిబ్బంది ఘటనాస్థలికి చేరుకోగా, వెంటనే రెండు పడవలతో 14మంది సభ్యుల



ఎస్డిఆర్ఎఫ్ బృందం, ఆర్ఎస్ఐ వినోద్‌కుమార్ నేతృత్వంలోని 24మంది సభ్యుల 7వ బెటాలియన్ బృందం, కామారెడ్డి నుండి 4మంది ఫైర్‌స్టేషన్ బృందం రక్షణ చర్యల్లో పాల్గొన్నారు. అదనంగా డీఎస్పీ బాన్సువాడ, సీఐ బిచ్కుంద, ఎస్ఐ బిచ్కుంద నాయకత్వంలోని 20మంది పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు ప్రజాప్రతినిధులు పాల్గొని పూర్తి సహకారం అందించారు.బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి బిచ్కుంద రెవెన్యూ బృందం 18మంది ఈ రక్షణ చర్య చేపట్టారు. కామారెడ్డి జిల్లా అగ్నిమాపక అధికారి ఎస్. సందన్న, నిజామాబాద్ జిల్లా అధికారి టి. పరమేశ్వర్ సంయుక్తంగా నడిపించారు. మొదటగా ముగ్గురు గొర్రెల కాపరులను రక్షించి మానవ ప్రాణాలను కాపాడి వాగులోని మరో చిన్న దీవిలో చిక్కుకుపోయిన రైతును కూడా విజయవంతంగా రక్షించారు.ఎనిమిది గంటలకు పైగా కొనసాగిన ఈ భారీ రిస్క్యూ చర్యలో మొత్తం 4 మంది వ్యక్తులు మరియు 656 గొర్రెలు సురక్షితంగా రక్షించబడ్డారు.ఫైర్ డిపార్ట్మెంట్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు, పోలీస్, రెవెన్యూ అధికారులు గ్రామస్తుల సమన్వయ కృషి ఫలితంగా అతిపెద్ద రక్షణ చర్యలలో ఒకటిగా నిలిచింది. మనుషులను గొర్రెలను రక్షించిన ఈ రెస్క్యూ ఆపరేషన్ ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో చురుగ్గా పాల్గొని ప్రాణం నష్టం జరగకుండా కాపాడాం ు.ఎలాంటి సమస్య వచ్చిన అధికారులను, కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్

# ప్రాథమిక బాలికల పాఠశాలలో,(టిఎల్ఎం) బోధనాభ్యసన సామగ్రి,మేళా

## - మండల విద్యాధికారి లింగాపురం రాజులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలో ఉన్న ప్రాథమిక, పాఠశాల ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మండల స్థాయిలో టి ఎల్ ఎం మెళ ను స్థానికంగా ఉన్న ప్రాథ మిక పాఠశాల,ఎల్లారెడ్డి (బాలి కల)పాఠ శాలలో నిర్వహించారు. బోధనాభ్యాసన సామాగ్రి మేళ కార్యక్ర మంలో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలోని ఉపాధ్యా యులు ఉపాధ్యాయునిలు, పలు పాఠశాలకు చెందిన వారు నేరుగా వారి వారి పాఠశా లలో,విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేలా, ఆసక్తికరంగా బోధించడానికి ఉపయోగించే వివిధ రకాల సామగ్రిని సూచించి టిఎల్ఎం మేలా లో ప్రవేశపెట్టారు. మేళా కార్యక్రమంలో లో పాఠశాలకు చెందిన ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు తెలుగు ఆంగ్లం గణితం పరిసరాల విజ్ఞానం సబ్జెక్టుల్లో,లర్నింగ్ అవుట్ కమ్స్ ప్రతిబింబించేలా ఉపాధ్యాయులుపిల్లలు దృశ్యమానంగా, వినే విధంగా లేదా అనుభవ పూర్వకంగా నేర్చుకోవడానికి,తోడుగా అప్యాయులు మేళాలో ప్రతిబిబింబించారు.



**భౌతిక వస్తువులు:**

బొమ్మలు, నమూనాలు, కార్డులు, పటాలు మొదలైనవి.

**ఆడియోవిజువల్ సహాయాలు:**

పాటలు, వీడియోలు, ప్రెజెంటేషన్లు మొదలైనవి.

**డిజిటల్ వనరులు:**

ఆన్‌లైన్ గేమ్స్, ఇంటరాక్టివ్ టూల్స్, విద్యా వెబ్‌సైట్‌లు మొదలైనవి.

**బోధనా సహాయాలు:**

పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లు, వర్క్‌షీట్‌లు మొద లైనవి,టి ఎల్ ఎం మేళాలో ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజు లు మాట్లాడుతూ టీయాల్‌యం కార్యక్రమం వల్ల విభిన్నమైన, ఆసక్తికరమైన అభ్యాస అనుభవాలను సృష్టిస్తుంది.

**జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది:**

విషయాలను సులభంగా గుర్తుంచుకోవడానికి సహాయపడుతుంది.

**అవగాహనను పెంచుతుంది:**

సంక్లిష్ట భావనలను సరళంగా మరియు స్పష్టంగా అర్థం చేసుకోవడానికి సహాయ పడుతుంది.

**బోధనను మెరుగుపరుస్తుంది:**

ఉపాధ్యాయులు తమ బోధనను మరింత ఆకర్షణీయంగా, ప్రభావవంతంగా చేయడా నికి సహాయపడుతుంది.

**కొన్ని ఉదాహరణలు:**

ఒక గణిత ఉపాధ్యాయుడు కూడికలు, తీసివేతలు నేర్పించడానికి బొమ్మలు, లెక్కల కార్డులను ఉప యోగించవచ్చు. ఒక సైన్స్ ఉపాధ్యాయుడు మొక్కల భాగాలను చూపించ డానికి నిజమైన మొక్కలను ఉపయోగించవచ్చు లేదా బొమ్మలను చూపించవచ్చు.ఒక భాషా ఉపాధ్యాయుడు అక్ష రాలు, పదాలు నేర్పించ డానికి అక్షరాల కార్డుల ను లేదా ఆడియో రికార్డింగ్‌లను ఉపయోగిం చవచ్చు. ఒక సామాజిక శాస్త్రాల ఉపాధ్యాయుడు ప్రపంచ పటం లేదా చారిత్రక చిత్రాలను ఉప యోగించ వచ్చునని తెలిపారు.టఈ కార్యక్రమం లో మండ ల విద్యాశాఖ అధికారి ఎల్ రాజులు పిఆర్టియు మండల అధ్యక్షులు శ్రీనివాస్ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి వెంకటేశ్వర రావు వెంక టేశ్వరరావు లింగమూర్తి యాదయ్య , గెజిటెడ్ ఉపాధ్యాయులు విగ్నేశ్వర్ రెడ్డి సత్యనా రాయణ , శివ నరసింహారావు ఉపాధ్యాయులు మరియు సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.




# సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండల కేంద్రంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న 375 వ,జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.సర్వాయి ఆశయ సాధన కోసం పాటుపడాలని గౌడ సంఘం నాయకులు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో దిలీప్ గౌడ్,విజయ్ గౌడ్,ప్రసాద్ గౌడ్,హాన్మ గౌడ్,ప్రహ్లాద్ గౌడ్,తదితరులు,పాల్గొన్నారు.



# ఘన్ పూర్ రైల్వే గేట్ మూసివేత.

**సూర్య మోపాల్**

ఘన్‌పూర్-డిచ్‌పల్లి మధ్య రైల్వేగేట్‌ను మారమ్మతుల దృష్ట్యా మూసివేయ నున్నారు. ఈ మేరకు డిచ్ పల్లి పంచాయతీ కార్యదర్శి రమేశ్ సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 21వ తేది నుంచి 24వ తేది రాత్రి 11గంటలకు వరకు రైల్వేగేట్ మూసి ఉంటుందని ఆయన వివరించారు. రైలు పట్టాల మరమ్మతులు కారణంగా గేట్ ను మూసివే స్తున్నట్లు ఆయన తెలిపారు. కాబట్టి ఘన్ పూర్, ముల్లంగి, ఖిల్లా డిచచ్ పల్లి గ్రామాల ప్రజలు పత్యామ్నాయ మార్గం గుండా వెళ్లాలని ఆయన సూచించారు.



# ఉద్ధృతంగా ప్రవహిస్తున్న కాకి వాగు

**సూర్య పిట్లం**



పిట్లం మండలం ఖంబాపూర్లో రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు కాకివాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఖంబాపూర్-గొద్మేగాం మధ్య ఉన్న వాగు వంతెన మీదుగా వరద ప్రవహించడంతో ఆ రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వాగు ఉద్ధృతికి చెరువులు, కుంటలు, కాలువలు కూడా పొంగి ప్రవహిస్తున్నాయి.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# అక్రమ నిర్మాణంపై ప్రజావాణిలో ఫిర్యాదు..

**సూర్య- నవీపేట్**

మండల కేంద్రంలో గల 6వ వార్డులో రోడ్డును కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపడుతున్నారని పంచాయతీ కార్యదర్శి తో పాటు మండల పంచాయతీ అధికారికి ఈ నెల 13న ఫిర్యాదు చేయగా పరిశీలించిన పంచాయతీ అధికారి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని 6వ వార్డులో గల సభ్యులందరూ కలిసి జిల్లా కేంద్రంలో గల కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ఆశ్రయించారు. గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఇంటిపై తగు చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణం వలన రోడ్డు చిన్నగా మారి కాలనీవాసులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా మారిందని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ ను ఆదేశించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో సిహెచ్ నాగేష్, రఘునాథ్ రెడ్డి, మహమ్మద్ అర్షద్, షేక్ హుస్సేన్, నాంపల్లి పవన్, రమేష్, ఇమ్రోస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**సూర్య బోధన్ రూరల్**



సాలూరలో సోమవారం గీత కార్మిక సహకార సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ, సర్ధార్ పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు, చక్రవర్తి, గొప్ప నాయకుడు అని కొనియాడారు. పాపన్న గౌడ్ తన గెరిల్లా సైన్యాన్ని సుమారు 12,000 మందికి పెంచి, అణగారిన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు స్వామి గౌడ్, లక్ష్మణ్ గౌడ్, గోవింద్ గౌడ్, మొగుల గౌడ్, రాఘవేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, సందీప్ గౌడ్, నాగులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యువ ప్రో కబడ్డీ లీగ్ ఛాంపియన్షిప్‌కు జిల్లా క్రీడాకారులు

**సూర్య ఇందూర్:**












తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ సహకారం తో యువ ప్రో కబడ్డీ లీగ్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లింగయ్య, గంగాధర్ తెలిపారు. జిల్లాకు చెందిన కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్ శాతవాహన సైనిక్ జట్టుకు కోచ్ గా, అదేవిధంగా జిల్లా కు చెంది న 6 యువ క్రీడాకారులు కుంట శుశాంక్ బాసర విద్యుత్తు జట్టుకు కెప్టె న్‌గా,శ్రీనాథ్,శ్రీనివాస్,మల్లేష్ , అనిల్, సురేశ్ వివిధ జట్లకు ఎంపిక అయ్యారని తెలిపారు.వీరు 19 నుండి క్యాంప్ లో పాల్గొని 28 నుండి సెప్టెంబర్ 5 వరకు టోర్నమెంట్ లో పాల్గొంటారు.జిల్లా అధ్యక్షుడు ఆంధ్యా ల లింగన్న, ప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ టోర్నమెంట్లో జిల్లా క్రీడాకారులు ఉత్తమ క్రీడాకారులుగా ప్రతిభ చూపించి జిల్లాకు పేరు తేవాలని అని అన్నారు.జిల్లా కబడ్డీ కోచ్,6 గురు క్రీడాకారులు ఎంపిక కావడం పట్ల జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు అంద్యాల లింగయ్య, గంగాధర్ రెడ్డి, కోశాధికారి సురేందర్, సాయి గౌడ్,వైస్ ప్రెసిడెంట్ లు శ్రవణ్ రెడ్డి, గంగారెడ్డి, సంయుక్త కార్యదర్శులు రాజకుమార్ ,రాజేందర్,శ్రీనివాస్, హైదర్ ఆలీ,అనురాధ, గంగాధర్,హరి చరణ్, గంగాధర్, శ్రీనివాస్, సంతోష్, జ్యోతి,పలువురు సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.